# మన దేవుడు ప్రేరేపించువాడు

దేవుడు తన్ను తాను ఎలా బయలుపరచుకున్నాడో అనే దానిమీద పాఠం తరువాత, దేవుడు తన వర్తమానికులను ఎలా ప్రేరేపించాడనే దానికి మరలడం ఆశ్చర్యంగానుండ నక్కరలేదు. దైవప్రేరేపణ అనేది ప్రత్యక్షతలో ప్రత్యేకమైన విధానమైయుంది. మన దేవుడు యిరు విషయాల్లో "ప్రేరేపించువాడని" ఈ పాఠంలో మాట్లాడుకుంటాం. రెండూ సంబంధంగలవే. అయితే అవి రెండూ ప్రత్యేకమైన అంశాలు. రెండునూ మనతో ఆయనకున్న సంబంధాన్ని సూచించేవేనని చదువుదాం.

## మనమీద ఆయన ప్రభావము

దేవుడు ప్రేరేపించువాడు ఎందుకంటే, ఆయన ఎవరు, ఏమి చేస్తారు అనేది ఆయన ప్రభావానికి లోబరచుకొన్నవారిమీద ఉత్సాహము పుట్టించు, చురుకు పుట్టించు ఉన్నత స్థాయినుంచుతుంది. మహా గొప్ప కార్యాన్ని జరిగించి, జరిగించుచునూ ఉన్న సత్య వంతుడును సజీవుడునగు దేవుడు ఆయనే. తన సృష్టిలో ఆయన గొప్పతనము మరియు శక్తి కన్పిస్తున్నాయి. మరియు ప్రాణము అనే దానము మనలను బ్రతికిస్తుంది. ఆయనే అన్నిటికి మూలమైనవాడని మనమెరుగుదుము. ఆయనయందు మనం మన ప్రారంభాన్ని చూస్తాం. మనలను నడిపించేవాడు ఆయనయేనని మనకు తెలుసు. జీవితానికి డైరెక్షన్ యిచ్చి చరిత్రను ఆయన అర్థవంతంగా చేస్తాడు. భద్రపరచువాడు ఆయనేయన్న సంగతి మనకు తెలుసు. మన జీవితం ఆయన శక్తివలన నిలబెట్టబడుతుంది. ప్రస్తుతం ప్రాముఖ్యమయ్యింది ఎందుకంటె మనం ఆయన కొరకు జీవిస్తాం. భవిష్యత్తు మనకు వాగ్దానములతో కూడినదై ఉంటుందని ఆయనయందు మనం నిశ్చయత కలిగియున్నాం; లోకమంతా ఆయన తన చేతితో పట్టుకున్నాడు.

దేవుడు సృష్టికర్త మరియు మార్గదర్శి అనే భావాలు మన నిజ స్థితిలో భాగాలై ఉన్నాయి. మన ఉనికి చుట్టు అవి ఆవరించి ఉన్నాయి. మనం దేవుని నమ్మినప్పుడు మన జీవితం కేవలం ఉనికికంటె ఉన్నతమైనదిగా ఉంటుంది. అనుదిన చర్యలు మనకుగల విస్తృతావకాశంలో చుట్టకుంటున్నాయి. లోకసంబంధమైన పనులవల్ల కలిగే విసుగు, పైపైవిలువలు, దేవుని సౌందర్య ప్రపంచాన్ని అభినందించడంవల్ల మరియు దేవుని ప్రజలతో కూడిన ఆనందంవల్ల మార్చబడతాయి. జీవితం చక్కని ప్రయాణమౌతుంది. జీవించాలనే తపన సూత్రమౌతుంది.

అది ప్రతిదానిలో ఏదో మేలుంది అనే చిత్రం అని నీవు అంటావా? తప్పకుండా కాదు. తనకు లోబరచుకున్నవారిమీద ప్రేరేపించు దేవుని ప్రభావాన్ని మనం వర్ణిస్తున్నాం. పై చెప్పబడిన పరిశీలన యిష్టం వచ్చినట్టు చేసే ఆలోచన కాదు. తన ప్రజలమీద

ఆయన ప్రభావము ఎంత ప్రేరేపణను కలిగిస్తుందో చూడడానికి మనకు రికార్డు ఉంది.

భవిష్యత్తును గూర్చియు, దేవునితో తనకున్న సంబంధమును గూర్చియు అబ్రాము తన అక్కరను వ్యక్తపరచినప్పుడు, అతనికి గొప్ప హామీ యియ్యబడింది. "నీవు ఆకాశము వైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి – నీ సంతానము ఆలాగవునని చెప్పెను. అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను" (ఆది. 15:5, 6). తన సంతతిని గూర్చిన వాగ్దానముచేత మరియు దేవుని యందలి తన విశ్వాసము తప్పుగా ఉంచలేదనే జ్ఞానంచేత అబ్రాము పైకెత్తబడ్డాడు.

యెహోషువ దినములలో ఇశ్రాయేలీయుల జీవితం అంత సులభంగా ఉండలేదు. వారు తమ మహా నాయకుడైన మోషేను పోగొట్టుకున్నారు. వారి కాలాలు అనిశ్చితంగా ఉన్నాయి. కనానుమీద వారి దండయాత్ర సంభవింపనైయుంది. బలవంతులు ఆజాను బాహులతో జరుగబోయే క్రూరమైన రణరంగం ముందు ఉంది. ఒత్తిడితో కూడిన ఆ కాలాల్లో జనులను విజయవంతంగా యెహోషువ ఎలా నడిపింపగలడు? "అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను – నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందునని ఇశ్రాయేలీయులందరు ఎరుగునట్లు నేడు వారి కన్నులయెదుట నిన్ను గొప్ప చేయ మొదలుపెట్టెదను" (యెహోషువ 3:7). తన దేవుని యొద్దనుండి యెహోషువ బలమైన ప్రోత్సాహము పొందాడు. దేవుడు మార్గాన్ని నడిపిస్తున్నాడని మనం ఒప్పింపబడినప్పుడు కష్టకాలంలో సహితము అడ్డంకులు అవకాశాలుగా మారునట్టు చూడవచ్చు.

ఎఫ్రాయీము కొండసీమవాడైన ఎల్కానాయొక్క భార్య పేరు హన్నా. వారికి వివాహమయ్యి చాల ఏండ్లు గడిచిపోయాయ్. ఆమె భర్త ఆమెను చాలా ప్రేమించాడు. ఏదియెలాగున్నా, ఆమె గొడ్రాలు. క్రీ.పూ. రెండవ మిలీనియం ప్రాంతంలో తూర్పు దేశాల సమీప ప్రాంతాల్లో పిల్లలు లేకపోవడం అనేది స్త్రీకి గొప్ప పాడు చేయు దెబ్బగా ఉండేది. వివాహితులై గొడ్రాళ్లుగా ఉండే స్త్రీలు బరువైన భారాలు మోసేవారు. హన్నా ఆ వేదనను తప్పక అనుభవించేదే. గనుక షిలోహులో దేవుని ప్రత్యక్షగుడారము వద్ద, ఆమె ఒక బిడ్డకొరకు ఆసక్తిగా ప్రార్థించింది. ఆమె ప్రార్థనకు బవాబు వచ్చింది. ఆమె గొప్ప ఆనందంలో, దేవునికి తన కృతజ్ఞతను తెలిపే పేరు ఆ శిశువుకు పెట్టింది: ఆమె అతనిని సమూయేలు[1] అని పిలిచింది.

> మరియు హన్నా విజ్ఞాపనచేసి యీలాగనెను – "నా హృదయము యెహోవాయందు సంతోషించుచున్నది. యెహోవాయందు నాకు మహా బలముకలిగెను. నీవలని రక్షణనుబట్టి సంతోషించుచున్నాను నా విరోధులమీద నేను అతిశయపడుదును. యెహోవావంటి పరిశుద్ధ దేవుడు ఒకడునులేడు నీవు తప్ప మరి ఏ దేవుడును లేడు. మన దేవునివంటి ఆశ్రయదుర్గమేదియు లేదు" (1 సమూ. 2:1, 2).

దాదాపు ఒక వెయ్యి సంవత్సరాల అనంతరం మరొక స్త్రీని గూర్చి మనం చదువుతాం. ఆయన యొద్దనుండి వచ్చిన వార్తను బట్టి ఆనంద పరవశంతో ఆమె దేవుని స్తుతించింది.

పరిశుద్ధాత్మవలన గర్భవతియగునట్లు ఆయన ఆమెను ఆశీర్వదించబోతున్నాడు. ఆయన పేరు యేసు అని పెట్టబడుతుంది (మత్తయి 1:20, 21). ఆమె జీవితంలో ఎంతటి మార్పు! ఉద్దేశము, పని, భాగ్యము అనేవాటితో ఎలాటి భావన! ఆమె కృతజ్ఞత, సంతోషము అనేవి గీతంలో వ్యక్తపరచబడింది. " –నా ప్రాణము **ప్రభువును** ఘనపరచుచున్నది ... నా ఆత్మ నా రక్షకుడైన దేవునియందు ఆనందించెను ... సర్వశక్తిమంతుడు నాకు గొప్ప కార్యములు చేసెను ... ఆయన నామము పరిశుద్ధము" (లూకా 1:46–49).

దేవుని ప్రభావము క్రింద ఉన్నప్పుడు ధైర్యముగాను, నిశ్చయంగాను ఉండగలం అనడానికి మహా ఘనమైన ఉదాహరణలలో ఒకడు పౌలు. అపొస్తలుడుగా అతని జీవితమంతా కష్టాలు బాధలతోనే నింపబడింది. పౌలు అనేకమైన శ్రమలు అనుభవించాడు, వేలకొలది మైళ్ల ప్రయాణం చేశాడు, దేవునికి నమ్మకస్థుడుగా ఉన్న కారణానే సంవత్సరాలు చెరసాలలో గడిపాడు. అతడు ధైర్యంగా ఉన్నాడా? "నన్ను బలపరచువానియందే సమస్తమును చేయగలను" అని అతడన్నాడు (ఫిలిప్పీ. 4:13). అతడు నిశ్చయంగా ఉన్నాడా? "మెట్టుకు సహోదరులారా, ప్రభువునందు ఆనందించుడి" అని అతడు తెలిపాడు (ఫిలిప్పీ. 3:1ఎ). అతడు తృప్తి కలిగియున్నాడా? "నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని యున్నాను" అని చెప్పాడు (ఫిలిప్పీ. 4:11బి), జీవితాన్ని గూర్చి అతని మదింపు ఏంటి? అతడిలా అన్నాడు,

> మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడు కొంటిని. ఇకమీదట నా కొరకు నీతికిరీటముంచబడియున్నది ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకుమాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును (2 తిమోతి 4:7, 8).

బైబిల్లోనుండి ఈలాటి ఉదాహరణలు విస్తరింపజేయవచ్చు. అయితే ఉదహరించ బోయే సత్యమంతా ఒక్కటే. తరములలో గుండ వస్తున్న లెక్క లేనన్ని కోట్లమంది ముందుగా దేవుని వెంబడించి అనుభవించినవారి అనుభవాలను కనుగొన్నారు. దేవుడు నిజంగా ప్రోత్సహించేవాడు. ఆయన మనలను పైకి లేవనెత్తుతాడు. మనలను ఆయన నడిపించు కొంటూ పోతాడు. ఆయన మన జీవితాలకు అర్థాన్ని ప్రాముఖ్యతను యిస్తాడు. ఆయన మనలను నిత్యజీవానికి పిలువగలడు. మన దేవుడు ప్రేరేపించువాడు అనడానికి ప్రశ్నయే లేదు.

## ఆయన బైబిలు యొక్క ప్రేరేపణ

ప్రేరేపించు తన స్వభావాన్ని దేవుడు ఉపయోగించిన రెండవ విధానం – ఆయన లేఖనాలను ప్రేరేపించాడు. ఆధారపడదగిన వాటి స్థితికి అది స్థిరమైన పునాదియైయున్నది. దేవునియందు నమ్మికయుంచి ఆయన ఆజ్ఞాపించినది జరిగించినందున అబ్రాహాము, యెహోషువ, ఏలీయా, మరియ, స్తెఫను, యింకను అనేకులు విజయవంతమైన జీవితాలను ఎలా జీవించారో బైబిలు తెలుపుతోంది. లేఖనాలు సత్యమైనవనే హామీ మనకు లేనట్లయితే,

యివి "నిజమైన కథలు" అని మనం తెలిసికొనే మార్గమేలేదనుకో. ఏదియెలాగున్నా, మనకు అట్టి హామీ ఉంది.

క్రైస్తవ రుజువులు లేక సాక్ష్యములు అనే విశాలమైన ఫీల్డ్‌లో బైబిలు యొక్క చరిత్ర[2] చట్టరీతిగా చెల్లునట్లు స్థాపించడానికి, బైబిలు పురావస్తు శాస్త్రము, బైబిలు కాలంనాటి ప్రాచీన రచనలు అనేవి ఉపయోగింపబడ్డాయి. బైబిలును గూర్చి గౌరవపదమైన దృక్పథాన్ని యివ్వడానికి వాటియొక్క మూలాలను పఠించడం ప్రయోజనకరంగా ఉంటుంది. అందులో జరిగే పురోభివృద్ధికి మనం కృతజ్ఞతగలవారమై యున్నాం. బైబిలు మీదనున్న మన విశ్వాసాన్ని ఆ రుజువులు పెంచేవైయుండగా, వాటి చారిత్రక నిక్కచ్చితను గూర్చిన మన ఎరుకకు అవి ఆధారంగా ఉన్నాయి. దైవ ప్రేరేపితమైన వాక్యము అని చెప్పుకొనడానికి బైబిలు కచ్చితమైనదై యుండాలి. "... దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది" అని మనం చదువుతాం (2 తిమోతి 3:16).

"లేఖనమంతా దైవ ప్రేరేపితమైనది" అనే ప్రయోగాన్ని మనం గ్రీకులో చూస్తే (*pase graphe theopneustos*), *theopneustos* అంటే దేవుడు – "ఊదెను" అనేదాన్ని *divinitus inspirata* అనే లాటిన్ మూలంగా "దేవుడు ప్రేరేపించెను" అని తర్జుమా చేయబడింది. "దేవునియొక్క వెలుపలికి ఊదబడడం," "దేవునియొక్క లోపలికి ఊదబడే" విధానంగా తిప్పబడింది. 2 తిమోతి 3:16లో లేఖనాలు దేవుని దైవికమైన శక్తికి ఫలితంగా అనుగ్రహింపబడినట్టున్నూ, చెప్పబడిన విధానాల్లో అవి మనకు ప్రయోజనకరమైనవిగా ఉన్నట్టున్నూ నొక్కి చెప్పబడింది. వాస్తవంగా, సృజించు దేవుని శక్తి అనే ఘనమైన చర్చనీయాంశము "బయటకు ఊదుట" అని, బైబిల్లో యితర చోట్ల కన్పిస్తుంది. దేవునిచే మానవ సృష్టి అనే పతనంలో అది ప్రదర్శింపబడింది. కీర్తన. 33:6లో ఆయన సృష్టి యొక్క బహిర్గతమైన చిత్రం వర్ణించబడింది: "యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను." ఈ విధంగా, తన ఉద్దేశాన్ని నెరవేర్చుకొనడానికిగాను, తన శక్తిని బయట కుమ్మరించినట్టుగా మనం చూస్తాం. జీవాన్ని ప్రసాదించడంలోగాని, విశ్వాన్ని సృజించడంలోగాని, లేదా ఆయన వాక్యాన్ని వ్రాయించ డంలోగాని ఆయన ఉద్దేశం నెరవేర్చబడిన విధానం యిదే. "దేవుని ఊపిరి"వలన సృష్టి ఎంత నిశ్చయంగా ఉనికిలోనికి వచ్చిందో, అలాగే ఆయన "ఊపిరివలన" బైబిలు కూడా వచ్చింది. రెండును ఆయనయొక్క శక్తి మరియు పనివలన వచ్చినవే.

బైబిలు చారిత్రక ఖచ్చితము అని క్రైస్తవ రుజువులు సూచిస్తున్నందుకు వందనాలు చెప్తూతూ, దేవుని వాక్యంపట్ల మన ప్రేమ అభినందనలు ఎక్కువ భాగం విశ్వాసానికి సంబంధించిందై యుంటుంది. వ్రాయబడిన దేవుని వాక్యంవైపు మనం మరలినప్పుడు, మన విశ్వాసం ఉద్భవించుతుంది అక్కడనేయని మనం కనుగొంటాం – (ఆర్కియాలజీ) పురావస్తు శాస్త్రంనుండియో, మరి ఏ యితర విజ్ఞాన శాస్త్రంనుండియో కాదు (రోమా 10:15–17). వ్రాయబడిన దేవుని వాక్ శక్తి, విశ్వాసాన్ని ఉద్భవింపజేసేది, విశ్వాసాన్ని కాపాడే శక్తియైయుంది. మనం ఎక్కడే అనుభవించగల దానికంటెను ఎక్కువైన శక్తి అంతర్గతంగా బైబిల్లో దాగియున్నట్టు కనుగొంటాం! చెలరేగిన తుఫానుల శక్తి, భూ

కంపాలు, అడవి మంటలు, వగైరాల శక్తి మనకు తెలుసు. రూపాలను మార్చివేసి, మానవ జీవితాలను రక్షింపగల శక్తి లేఖనాలలో మనం కనుగొంటాం! ప్రస్తావించిన విపత్కర శక్తులకంటెను, నాశనం చేసే పాపపు శక్తి కంటెను, మనమందరం ఎదుర్కొనే మరణం యొక్క శక్తికంటెను ఈ మూలము బహు ఎక్కువైన శక్తిగలది.

ఈ శక్తి మనలను స్వతంత్రులనుగా చేయగలదు (యోహాను 8:32). కీర్తన రచయిత యిలా అన్నాడు, "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది" (కీర్తన. 119:105). ప్రభువైన యేసును గూర్చి అపొస్తలుడైన యోహాను యిలా తెలిపాడు, "ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14). బైబిలునందు ఆయన వాక్యము వ్యక్తీకరించబడింది. ఎవరిద్వారా తిరిగి యింటికి చేర్చబడగలమో ఆయనను మనం కనుగొన్నాం (యోహాను 14:1–6). దైవ ప్రేరేపితమైన వారిచే రాయబడిన బైబిల్లో, మనం ఎరిగిన వారిలో అత్యంతంగా ప్రేరేపింపగల ఒక ఆయనను మనం కలిసికొంటాం. ఆయన యిలా అన్నాడు, "(వారికి) జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని" (యోహాను 10:10బి). ఒకటికంటే ఎక్కువైన మార్గాలలో మన దేవుడు ప్రేరేపించువాడైయున్నాడు.

---

సూచనలు

[1]*Shmu'el* అంటే, "దేవుని పేరు" (Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* [Oxford: Clarendon, 1958], 1028). [2]"… గతానికి సంబంధంలేనిదియు, చుట్టునున్న నాగరికతలకు సంబంధంలేని శూన్య స్థలంనుండి బైబిలును దాని సందేశమును బయలువెళ్లిందంటే, బైబిలు ఆలోచనలోనున్న అధికమైన ఐశ్వర్యం మరియు బైబిలు సంబంధమైన లోకము చూడలేకపోవడమే. పైగా, బైబిలు ఏమి చెప్పుతుందో దాన్ని గ్రహించుకొనడంలోని గొప్ప రిస్కులోనికి అది తిరుగుతుంది. నిత్య దేవుని యొక్క కాలాతీతమైన సందేశం కాలంలో పలుకబడింది …" (Harry Thomas Frank, *Bible Archaeology and Faith* [Nashville: Abingdon, 1976], 12).